ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 27-10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నిఘా వారోత్సవాలు దేశవ్యాప్తంగా ఈ రోజు నుంచి ప్రారంభమయ్యాయి.
2. ఇందిరమ్మ ఇంటికి దశలవారీగా అందించే బిల్లుల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.
3. రైతులు పత్తిలో తేమ 12శాతం మించకుండా చూసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సూచించారు.
4. మోంథా తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రేపు అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. పలు జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరిక జారీచేసింది.

------------------------

విజిలెన్స్

ప్రజా జీవితంలో నిజాయితీని ప్రోత్సహించడానికి, అవినీతిరహిత సమాజాన్ని సాధించడానికి దేశవ్యాప్తంగా ఈ రోజు నుండి విజిలెన్స్ అవగాహనవారోత్సవం 2025 జరుపుకుంటున్నారు., "విజిలెన్స్ - మనభాగస్వామ్య బాధ్యత" అనేది ఈ వారోత్సవాల ఇతివృత్తం. పాలన, ప్రజా పరిపాలనలో నీతి, పారదర్శకత ఆవశ్యకతగురించి అవగాహన కల్పించడానికి ఈ వారోత్సవాలు జరుపుతారు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో నిఘా వారోత్సవాల సందర్భంగా ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విజిలెన్స్ ప్రతిజ్ఞ చేశారు. కేంద్రం అధిపతి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్

హరిసింగ్, ప్రోగ్రామ్ అధిపతి సుంకసారి రమేష్ సహా పలువురు పాల్గొన్నారు. దైనందిన జీవితంలో అవినీతికి చోటు ఇవ్వబోమని పేర్కొన్నారు.

ఎన్ఎస్డీ, ఎంఎస్ఎల్

---------------------

ఇళ్లు

ఇందిరమ్మ ఇంటికి దశలవారీగా అందించే బిల్లుల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పనిదినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులను చేసుకోవడానికి కేంద్రం అనుమతి ఇచ్చినందున ఈ మార్పులు అనివార్యమయ్యాయని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా మొదటి, రెండో దశలు పూర్తయిన తర్వాత లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని, వీటిలో మార్పు దశల్లో మిగిలిన డబ్బులను జమచేస్తామని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

డెస్క్

-----------------------

తుమ్మల

పత్తి రైతులు తమ పంటకు కనీస మద్దతు ధర లభించాలంటే పత్తిలో తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సూచించారు. వాతావరణ పరిస్థితుల కారణంగా తేమ శాతం ఎక్కువ ఉన్నప్పటికీ పత్తి పంటను కొనాలని కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్ కు లేఖ రాసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, కపాస్ కిసాన్ యాప్ లో నమోదు చేసుకోవడం కోసం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారిక బృందాలు జిల్లాలో పర్యటిస్తుంటారని, రైతులు వారి సహకారం తీసుకోవాలని మంత్రి అన్నారు. రైతుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ 1800 599

5779 ని మార్కెటింగ్ శాఖ ఏర్పాటు చేసిందని, రైతులకు ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా ఈ సెంటర్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

పీఎన్

------------------------

జూబిలీ హిల్స్- ప్రచారం:

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ప్రచారం చురుగ్గా కొనసాగుతోంది. ప్రధానపార్టీలు- కాంగ్రెసు, BJP, BRS పార్టీల అభ్యర్థుల తరఫున ఆయా పార్టీల నాయకులు నియోజక వర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇలా ఉండగా, ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెసు యూసఫ్ గూడా డివిజన్ ముఖ్యనాయకుల సమావేశాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు శాసనసభ్యులు హాజరయ్యారు. కాంగ్రెసు అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారాన్ని వేగవంతం చేసేలా కార్యాచరణ ను చర్చించినట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు. కాగా, ఈ ఉదయం మంత్రి అనసూయ సీతక్క నగరంలోని కృష్ణ కాంత్ పార్కులో మార్నింగ్ వాకర్స్ ను కలిసి ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేశారు. స్థానిక వీధి వ్యాపారులతో ముచ్చటించారు.

ఇలా ఉండగా, BJP రాష్ట్ర కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు N రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా చర్చించారు.

మరోవైపు BRS కార్యనిర్వాహక అధ్యక్షులు K తారకరామారావు, సీనియర్ నాయకుడు హరీష్ రావు ఆ పార్టీ కార్యాలయం వరకు ఆటోలో ప్రయాణించి పార్టీ అభ్యర్థి కోసం ఎన్నికల ప్రచారం చేశారు.

**MSL**

------------------------

లాటరీ

రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియ ఈరోజు కొనసాగుతోంది. అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల సమక్షంలో ఎక్సైజ్ శాఖ అధికారులు లాటరీలు తీస్తున్నారు. జిల్లాల వారీగా కొనసాగుతున్న కార్యక్రమంలో ఇప్పటివరకు కొన్ని జిల్లాల్లో లాటరీ ప్రక్రియ పూర్తయింది. ఎక్కువ మద్యం షాపులు ఉన్న జిల్లాల్లో ఈ కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు.

డెస్క్, పీటీసీలు

--------------------

యూరియా

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల వ్యవసాయ అవసరాల నిమిత్తం 2 వేల 513 మెట్రిక్ టన్నుల యూరియా పందిళ్లపల్లి రైల్వే రేక్ పాయింట్ కు చేరిందని ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసారి పుల్లయ్య చెప్పారు. రేక్ పాయింట్ నుంచి ఈ రోజు మార్క్ ఫెడ్, ప్రైవేటు డీలర్లకు యూరియా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఖమ్మం జిల్లాకు ొక వెయ్యి 052 మెట్రిక్ టన్నులు, భద్రా కొత్తగూడెం జిల్లాకు 710 మెట్రిక్ టన్నులు, మహబూబాబాద్ జిల్లాకు 550 మెట్రిక్ టన్నులు, సీఆర్పీ ఖమ్మంకు 200 మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం కేటాయించిందన్నారు.

పీటీసీ ఖమ్మం

---------------------------

హ్యామ్

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రోడ్లను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను అధికారులు నివేదికలో పొందుపరిచారు. రాష్ట్రంలో రోడ్లు-భవనాల శాఖ ఆధ్వర్యంలో 400 రోడ్లను 5వేల 566 కిలోమీటర్ల మేర 10వేల 547 కోట్ల రూపాయలతో చేపట్టనున్నారు. మోర్త్ నిబంధనల

ప్రకారం ఏదైనా రోడ్డును ఏర్పాటు చేయాలంటే ట్రాఫిక్ సర్వేను చేపట్టి దానికి అనుగుణంగా ఎన్ని వరుసల రహదారి అవసరమో గుర్తించాలి.

డెస్క్

--------------------------

జీఎస్టీ

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల సెల్ ఫోన్ ల అమ్మకాలు పెరిగాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కు చెందిన మొబైల్ షాప్ యజమాని కొక్కుల ప్రవీణ్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

బైట్ - కొక్కుల ప్రవీణ్

పీటీసీ సిరిసిల్ల

-----------------------

టెన్త్

పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలు ఖరారైన నేపథ్యంలో, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను తనిఖీ చేసి, తప్పులుంటే సరిచేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పరీక్షల నియంత్రణ సహాయ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. యూ-డైస్ ప్లస్ వివరాలను నామినల్ రోల్ లో ప్రామాణికంగా పరిగణిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల వయస్సు 14 ఏళ్లు నిండకపోతే డాక్టర్ ధ్రువీకరణపత్రం తప్పనిసరి అని తెలిపారు.

పీటీసీ సిరిసిల్ల

------------------

ఇస్రో

అత్యంత బరువైన ఉపగ్రహాలను మోసుకెళ్లే ఇస్రో ఎల్‌వీఎం–3 రాకెట్ మరోసారి ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమైంది. ఆంధ్రప్రదేసశ్ తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి వచ్చేనెల రెండో తేదీన ఈ రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో వెల్లడించింది. ఈ రాకెట్ ద్వారా G-శాట్ 7 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది.

డెస్క్

-------------------------

రక్తదానం

ఒక రక్తపు బొట్టు ఒక ప్రాణాన్ని కాపాడుతుందని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని నిర్మల్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జానకి షర్మిల అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అమరవీరుల దినోత్సవ సందర్భంగా ఈ ఉదయం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకాశవాణి తో మాట్లాడుతూ...

బైట్ - ఎస్పీ

పీటీసీ నిర్మల్

-----------------------

ఫెన్సింగ్

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఓపెన్ స్పేస్ లో బయో కంపోస్ట్ యూనిట్ ఏర్పాటు చేయాలని ముఖ్య ఆరోగ్యాధికారికి సూచించారు. గొర్రెకుంట, కీర్తి నగర్ ప్రాంతంలో పర్యటించిన క్రమంలో ఆక్రమణలను గమనించిన కమిషనర్ వాటిని తొలగించాలని ఇదే ప్రాంతంలో మరో చోట రోడ్డును ఆక్రమించడాన్ని పరిశీలించి ఆ ప్రాంతంలో డ్రైనేజీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

పీటీసీ వరంగల్

----------------------

యాప్

రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా తమ పత్తిని అమ్ముకొని కేంద్రం ప్రకటించిన పూర్తి మద్దతు ధర పొందాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సిసిఐ రూపొందించిన కిసాన్ కపాస్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు.

బైట్.... ఇలా త్రిపాఠి, నల్లగొండ జిల్లా కలెక్టర్..

పీటీసీ నల్గొండ

---------------------------

ర్యాలీ

పోలీసు అమరవీరుల త్యాగనిరతిని మదిలో పెట్టుకొని సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరం పాటుపడుదామని వనపర్తి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రావుల గిరిధర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

పీటీసీ వనపర్తి

-----------------------

వాతావరణం

మోంథా తుపాను ప్రభావంతో రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాల పల్లి జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరిక జారీచేసింది. అలాగే, మంచిర్యాల, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈరోజు రాష్ట్రంలోని ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి సహా 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీచేసింది.

పీఎన్

--------------------------